Estd. 1938
ఆంధ్రప్రభ
Journalism first!
తూర్పు గోదావరి
EAST GODAVARI
మంగళవారం 1, మే 2018

## రేపే
# ఎమ్‌సెట్ ఫలితాలు

(కాకినాడ, ఆంధ్రప్రభ ప్రతినిధి)

అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఏపి ఎంసెట్-2018 ప్రవేశ పరీక్ష ఫలితాల్ని మే 2వ తేదీన విడుదల చేయనున్నారు. కంప్యూటర్ ఆధారిత (ఆన్‌లైన్) పద్ధతిలో ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌లో ఏప్రియల్ 22, 23, 24, 25 తేదీల్లో ఇంజనీరింగ్, అగ్రికల్చర్ మెడికల్ ప్రవేశాలకు ఈ పరీక్ష నిర్వహించారు.. మే 2వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12గంటలకు మానవ వనరుల అభివృద్ధి, విద్యాశాఖ



మంత్రి గంటా శ్రీనివాసరావు విజయవాడలో ఈ ఫలితాలను వెల్లడిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఏపిఎస్‌సిహెచ్‌ఇ) ఛైర్మన్ ప్రొ.ఎస్.విజయరాజు, ఏపిఎస్‌సిహెచ్‌ఇ అధికారులు, జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి ఉపకులపతి, ఏపి ఎంసెట్-18 ఛైర్మన్ ప్రొ.ఎస్.రామకృష్ణారావు, సెట్ కన్వీనర్ సాయిబాబుతో పాటు జెఎన్‌టియుకె అధికారులు పాల్గొనున్నారు. ఫలితాలు విడుదల అనంతరం విద్యార్థులు దరఖాస్తులో పేర్కొన్న మొబైల్ నెంబర్లకు ర్యాంకులను సంక్షిప్త సందేశం ద్వారా అందించనున్నట్లు కన్వీనర్ సాయిబాబు వెల్లడించారు.